యేసుక్రీస్తు అందరికీ ప్రభువు (అపొ॥కా॥)

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH

APTEL 09294/01/1/2006-\TC

# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం సంపుటి : 1 సంచిక : 3 ఎడిటర్ : వై. కనకరాజు సెప్టెంబర్ 18 - అక్టోబర్ 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## జరిగిన కార్యక్రమాలు

**నా గానం నీ కోసం...**

ఎ.ఆర్.స్టీవెన్‌సన్ పాడిన **'నా గానం నీకోసం'** అద్భుత పాటల సమాహారం క్రీస్తును మహిమ పరుస్తూ, తను క్రీస్తు కృపతో ఎలా పాటలు వ్రాసిందీ, పాడుతున్నది సాక్ష్యమిస్తూ సుమధుర సంగీతంతో విశ్వాసులకు వినిపించారు. కార్యక్రమం విశాఖ, అల్లిపురంలో గల **కల్వరి బాప్టిస్టు చర్చి**లో జరిగింది. ప్రభువును మహిమ పరిచే ఎటువంటి కార్యక్రమమైనా విజయవంతం అవుతుందని ప్రత్యక్ష రుజువే ఈ కార్యక్రమం.

**యు.పి.ఎఫ్. ఆధ్వర్యంలో జాన్‌పీటర్ అధ్యక్షునిగా 'గెట్ టుగెదర్'**

సెప్టెంబర్ 27న అనకాపల్లి హోటల్ విజయ రెసిడెన్సీ వేదికగా సుమారు 500 మంది కాపరులతో **'గెట్ టు గెదర్'** కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో డిసెంబర్ 5,6,7 తేదీల్లో జరగబోవు క్రీస్తు రక్షణ సువార్త కూటముల గురించి తెలియజేశారు.

**కాపరులు మరియు విశ్వాసుల కూటమి :**

**జాన్ రాబర్ట్ బడే** ప్రసంగీకునిగా షారోన్‌పాల్ ఆధ్వర్యంలో శ్యామ్‌సన్ కాపరిగా గల విశాఖ, అల్లిపురంలో గల 'యేసయ్య ప్రార్థన మందిరం' నందు కాపరులు మరియు విశ్వాసుల కూటమి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాబర్ట్ బడే 'క్రైస్తవుని విజయం' అనే అంశంపై ప్రసంగించారు.

**'ఆదరణకర్త' సదస్సు :**

పాస్టర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాజువాకలో ఆదరణకర్త సదస్సు జరిగింది. సుమారు 300 మంది పాస్టర్లు సమావేశమై ప్రభువును మహిమ పరిచారు. **ఎస్. సుందరరావు, జె.ప్రేమ్‌చంద్** వాక్యప్రసంగాలు చేశారు. అధ్యక్షులు **ఎస్.రాజు** సమావేశాన్ని నడిపారు.




*మేము క్రీస్తువారము, క్రీస్తు దేవునివాడు. 1 కొరింథి 3:23*

సర్వలోకంలో ఉన్నమానవులందరూ దేవుని పిల్లలేయని, ఆ దేవుడే మనందరకు తండ్రియని ఆస్తికులు (దేవుని నమ్మిన వారు) ఒప్పుకుందురు. ఆ పరలోకపు తండ్రి ప్రత్యేక పరచుకున్న వారికి తన కుమారునిగా,లోకంలో ప్రకటింపబడి అనేకులచే పూజింపబడుతున్న యేసుక్రీస్తు యొక్క నామంలో క్రైస్తవులుగా పిలువబడాలని ఆశించినట్లు బైబిలు సాక్ష్యమిస్తుంది. నేటికి సుమారు 1900 సం॥క్రితం మొట్టమొదట అంతియొకైయ అనే ప్రాంతంలో క్రీస్తును ప్రకటిస్తున్నవారు క్రైస్తవులనబడిరని బైబిలునందు చూస్తాం. బైబిలు ఆధారాలు కలిగిన గ్రంథం. చరిత్ర కలగలిసిన ఆధ్యాత్మిక గ్రంథం. సమస్తాన్ని తెలియజెప్పే దేవుని జ్ఞాన గ్రంథం. ఆనాడు క్రైస్తవులుగా పిలువబడిన క్రీస్తుశిష్యులు నాటినుండి నేటివరకూ విస్తరిస్తూనే ఉన్నారు. ఆయన ఆజ్ఞను పాటిస్తూ సువార్తచేస్తూ అనేకులను ఆయనకు శిష్యులుగా చేస్తున్నారు. ఎవరూ కాదనలేని నిజం ఇది. నేటి ప్రపంచ చరిత్రలో (2వ పేజీలో...)

## క్రీస్తు రక్షణ సువార్త కూటములు

**2006 అక్టోబర్ 3,4,5 తేదీల్లో**

**నిజామాబాద్‌లో...**



ముఖ్య ప్రసంగీకులు :

**బిషప్ డా॥కె.జాన్‌పీటర్**

వ్యవస్థాపక అధ్యక్షులు :
యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్,
విశాఖపట్నం

ప్రేమతో ఆహ్వానించువారు : **పాస్టర్ నెహెమ్యా**, కన్వీనర్, నిజామాబాద్

ఓఫీర్ మినిస్ట్రీస్ ఉత్తరాంధ్ర శాఖ నిర్వహించు

## దశమ వార్షికోత్సవ మహాసభలు



తేదీలు
2006 నవంబర్
9 నుండి 12వ తేది వరకు

సమయం
ప్రతి రోజు ఉ॥ 10 గం.లకు
సా॥ 6 గం.లకు

వాక్యోపదేశకులు :
అపొ॥ **అద్దంకి రంజిత్ ఓఫీర్** గారు (హైదరాబాద్)
దేశ విదేశాలలో దేవునిచే బలంగా వాడబడుచున్న దైవజనులు

**9వ తేది ఉ॥ బైబిల్ స్టడీతో ప్రారంభం**
**స్థలం : సుబ్బలక్ష్మీ కళ్యాణ మండపం, విశాఖపట్నం.**

ఆహ్వానించువారు
ఓఫీర్ మినిస్ట్రీస్ ఉత్తరాంధ్ర శాఖ
వివరాలకు
ఫోన్ నెం. :9948810378 9848320708

ఓఫీర్ గారిచే శాస్త్రీయ సంగీత రీతులలో భక్తిగీతములు ఆలపించబడును.

రూ॥ 100/- రిజిస్ట్రేషన్ తో భోజన వసతి సదుపాయము

వివరాలకు :**పాస్టర్ వేల్పుల సత్యనారాయణ**, ఓఫీర్ మినిస్ట్రీస్, ఉత్తరాంధ్ర జిల్లాల ప్రతినిధి, సెల్ : 9440677868

## జరగబోవు కార్యక్రమాలు

**దశమ వార్షికోత్సవ మహాసభలు**

**అద్దంకి రంజిత్ ఓఫీర్** వాక్యోపదేశులుగా నవంబర్ 9 నుండి 12వ తేదీ వరకు ప్రతిరోజు ఉ॥10 & సా॥6లకు విశాఖలోని సుబ్బలక్ష్మీ కళ్యాణ మండపంలో **దశమ వార్షికోత్సవ మహాసభలు** జరుగును.

**ప్రార్థన మరియు సువార్త పండుగలు**

అక్టోబర్ 4,5,6 తేదీల్లో గెత్సెమనే ప్రార్థనా మందిరం, ఈస్ట్‌పాయింట్ కాలనీ, విశాఖలో జరుగును. ఈ కార్యక్రమానికి వాక్యోపదేశకులుగా **ఎమ్.ఎస్. చక్రధర్‌రెడ్డి, వి.డి.జార్జి, పి.యేసు పాదం** పాల్గొంటున్నారు. **పాస్టర్ కె.కె.రావు** అందరినీ ప్రేమతో ఆహ్వానిస్తున్నారు.

**న్యూలైఫ్ వారి యూత్ రిట్రీట్ :**

అక్టోబర్ 2006న ఉ॥9 నుండి సా 4 గం॥వరకు విశాఖ సుబ్బలక్ష్మి కళ్యాణమండపంలో **యూత్‌రిట్రీట్** జరుగును. బెంజి మన్ కొమనాపల్లి, టి.వి.ప్రసంగీ కులు ఎడ్వర్డ్ విలియమ్స్ ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో 'డా విన్సీ కోడ్'పై ప్రసంగిస్తారు. సెల్: 9885950765

**క్రీస్తు రక్షణ సువార్త కూటములు**

అక్టోబర్ 3,4,5తేదీల్లో నిజామాబాద్‌లో **పాస్టర్ నెహెమ్యా** కన్వీనర్‌గా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో జరుగనున్నాయి. **జాన్‌పీటర్** ముఖ్య ప్రసంగీకులు. ఈ సభలకు విశ్వాసులు అశేష సంఖ్యలో పాల్గొనాలని యుపిఎఫ్ ఆశిస్తోంది.

**రివైవల్ ఇండియా:**

పండుగలు మరియు దైవసేవకుల సదస్సు 2006 అక్టోబర్ 26,27,28,29 తేదీలలో **పాస్టర్ పి.యేసు పాదం** ఆధ్వర్యంలో జరు గును. ఫోన్ : 2781540

**ప్రభురాకడ సువార్త మహోత్సవములు:**

ఆర్‌ఎల్‌ఎఫ్ వారి ఆధ్వర్యంలో 2006 అక్టోబర్ 6,7,8 తేదీల్లో **అనువాదకులు సువార్త రాజు** నేతృత్వంలో ప్రతిరోజూ సాయంత్రం 6 గం॥లకు విశాఖ పట్నంలోని సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో జరుగును.

సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం (కీర్తనలు)

(మొదటి పేజీ తరువాయి....)

ఎన్నో వంశాలు, రాజరికాలు, ప్రసిద్ధిచెందిన కుటుంబాలు ఉన్ననూ వాటికి 1900 సం॥ మనుగడ సాగించినట్లు చరిత్రలో ఆధారం లేదు. ఆనాటినుండి నేటివరకూ సుమారు 1900 సం॥లు క్రైస్తవులు మాత్రం ఉన్నట్లు చరిత్ర సాక్ష్యమిస్తుంది. అది క్రీస్తు స్థాపించిన సామ్రాజ్యం, క్రీస్తును అనుసరించుమార్గం. దానికి అంతంలేదు. క్రైస్తవ సామ్రాజ్యం అలా స్థిరంగా నిలుచుటకు కారణం క్రీస్తు పుట్టుకకు సుమారు 500 సం॥ పూర్వం దానియేలు అను ప్రవక్త ద్వారా పలికిన దేవుని మాటగా బైబిలునందు కలదు.

పరలోకమందున్న దేవుడు ఒకరాజ్యము స్థాపించెను. దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆ రాజ్యము (దాని పొందిన వారికి గాక) మరెవరికిని చెందదు. అదిముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయునుగాని అది యుగముల పర్యంతము నిలుచును. దానియేలు 2:44.

క్రీస్తుపూర్వం పలుకబడిన మాట క్రీస్తురాజ్యం స్థాపించిన తరువాత ఆయన రాజ్యంలో పాలివారందరికిని దేవునిచే పెట్టబడిన పేరే "క్రైస్తవులు"

కొడుకులు కూతుర్లు అని యనిపించుకొనుట కంటే శ్రేష్టమైన పేరు వారికి పెట్టుచున్నాను. కొట్టివేయబడని నిత్యమైన పేరు వారికి పెట్టుచున్నాను. యెషయా 56:5

ప్రవక్తద్వారా చేయబడిన వాగ్దానం. ఏమిటి ఆ పేరు అని బైబిలునందు చూస్తే మీకు పెట్టబడిన శ్రేష్టమైన నామమును.. యాకోబు 2:7.

అటువంటి శ్రేష్టమైన నామం ఏమిటని చూస్తే, బైబిలునందు అపోస్తలుల కార్యం 11:26

మొట్టమొదట అంతియొకైయలో శిష్యులు "క్రైస్తవులనబడిరి"

అప్పటినుండి నేటివరకు నిలిచిన అతిపురాతన నామమే క్రైస్తవులు. ఇప్పటికేకాదు మరెప్పటికైనా నిలిచేది. దేవుని చిత్తాన్ని జరిగించేది క్రైస్తవమని బైబిలు పరిశోధించి, నమ్మిన క్రైస్తవులు తలంచుట తప్పుకాదు సుమా!

క్రీస్తుమార్గాన్ని అనుసరిస్తూ అనేకులకు ప్రకటించు "పని" క్రీస్తు మనకు చెప్పినది ఆ పని చేసి జీవితాన్ని అర్థం, పరమార్థం గలదిగా మలచుకోవాలని క్రైస్తవులు గ్రహించాలి. తమ తరంవారికి సేవచేయాలి. మనకు కలిగిన రక్షణ భాగ్యాన్ని అనేకులకు కలిగించాలి. నిన్నువలే నీ పొరుగువారిని ప్రేమించుమని ప్రభువు చెప్పిన మాటను సంపూర్తి చేయాలి. అందరిని రక్షణలో పాలుపొందునట్లు చేయుటే నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించుట. ఆ సమయాల్లో కలిగే బాధలకు ఆనందించుచు ప్రభువును మహిమపరచాలి.

ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను. 1 పేతురు 4:16.

క్రైస్తవులు శ్రమలయందు సంతోషిస్తూ ఎల్లప్పుడునూ క్రీస్తును ప్రకటింప బద్ధులైయున్నారు. అటువంటప్పుడు ప్రాణాపాయములు వచ్చినను హింసించు నట్టు వార్తలు వింటున్నాము. మనమూ అలాచేస్తే దేవునికి మహిమ తెచ్చేవారము కాలేము. ముందు జాగ్రత్తగా భవిష్యత్తు చెప్పిన దేవుని మాటగా బైబిలునందు వ్రాయించిన ఈ క్రింది వచనమే దేవునికి మనకైగల అపారప్రేమను చాటుతుంది.

మిమ్మును చంపు ప్రతివాడును దేవునికి సేవచేయుచున్నాడని అనుకొనుకాలము వచ్చుచున్నది. యోహాను 16:2.

పై మాట క్రీస్తునోట పలికి నేటికి సుమారు 1975 సం॥ అయింది. అ వ్పటినుండి ఎందరో క్రైస్తవులు హతసాక్షులైనట్లు చరిత్ర చెప్తుంది. అది ఎంత నిజమో మనందరకును తెలుసు. అక్షరసత్యమై ఇప్పటి కాలంలో మనకును, బైబిలు చదివిన అనేకులకు ఆశ్చర్యం కలిగిస్తుంది. ఐతే శ్రమలకు క్రైస్తవులు భయపడరాదని, అవి మనకేకాదు అందరికిని వస్తాయని తెలుసుకోవాలి. మనకెక్కువ వచ్చినను ఆశ్చర్యపడకూడదు అని వ్రాయబడిన దేవుని వాక్యమే మనకు ఊరట.

ప్రియులారా మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమను గూర్చి మీకేదో యొక వింత సంభవించుచునట్లు ఆశ్చర్యపడకుడి. క్రీస్తుమహిమ బయలు




పరచుబడునప్పుడు మీరు మహా సంతోషించు నిమిత్తము, క్రీస్తు శ్రమలలో మీరు పాలివారై యున్నంతగా సంతోషించుడి. క్రీస్తునామము నిమిత్తము మీరు నిందలపాలైన యెడల మహిమాస్వరూపియైన ఆత్మ, అనగా దేవుని ఆత్మ మీ మీద నిలుచుచున్నారు గనుక మీరు ధన్యులు. 1 పేతురు 4:12-14.

ప్రభువైన యేసుక్రీస్తే దేవుని వాక్యమని, ఆయన లేకుండా ఏమీ కలుగలేదని, కలిగియున్నవన్నియు ఆయన ద్వారానే కలిగాయని బైబిలు చదవండి, పరిశోధించండి, గ్రహించండి. ఆ దేవుని వాక్యమే కృపాసత్య సంపూర్ణుడుగా, శరీరధారిగా మన మధ్య నివసించెను. తమవారిని, తమ కుటుంబస్తులను ప్రేమించుట మానవలక్షణం. సర్వలోకాన్ని ప్రేమించుట దైవలక్షణం.

*" నేను (యేసుక్రీస్తు) మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుందునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించువారి కొరకు ప్రార్థన చేయుడి. ఆయన చెడ్డవారి మీదను మంచివారి మీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతుల మీదను అనీతిమంతుల మీదను వర్షము కురిపించుచున్నాడు. మీరు మిమ్మును ప్రేమించువారినే ప్రేమించినయెడల మీకేమి ఫలము కలుగును? సుంకరులును అలాగు చేయుచున్నారు గదా! మీ సహోదరులకు మాత్రము వందనము చేసిన యెడల మీరు ఎక్కువ చేయుచున్నదేమి? అన్యజనులును అలాగు చేయుచున్నారు గదా. మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు"* (మత్త 5:44-48)

దేవుని యొక్క సర్వ పరిపూర్ణత శరీరాకారముగా యేసుక్రీస్తులో నివసించెననుటకు ఇంతకన్నా నిదర్శనం ఏమి కావాలి? దేవుని చిత్తాన్ని భూమిపై సంపూర్ణంగా నెరవేర్చుటచే దేవుడు తన ప్రియకుమారుడైన యేసుక్రీస్తును అధికముగా హెచ్చించినట్లు బైబిలు నందు చూస్తాం. ఆ మాటలకు సజీవ సాక్ష్యమే ఆయన శకపురుషుడైనారు. మానవ కాలాన్ని లెక్కించుటకు మధ్యవర్తియైనారు. లోకాన్ని తన సంవత్సరాల లెక్కల ద్వారా పరిపాలిస్తున్న లోకపాలకుడైనారు. ఆయన నామాన్ని ధరించిన నిజ క్రైస్తవులు బోధిస్తున్నది మతం మారమని కాదు. దేవునికి లేని మతాలు ఆయన పిల్లలైన మనకెందుకు? మనుష్యుల మతిలో నుండి పుట్టింది మతం. మతం మనల్ని విభజించి పాలిస్తుంది. అందరూ సమానమేనని, అందరిలోనూ ఒకే రక్తం ఉందని చెప్పుకునేవారు ఎవరిమతం వారిదనే వాదులాటలో ఉంటూనే వున్నారు. నేడు లోకంలో ఉన్నవారందరూ శాంతి సమాధానాలు కోరుకుంటున్నారు.

సమాధానము మీకనుగ్రహించి వెళ్ళుచున్నాను; నా సమాధానమే మీకనుగ్రహించుచున్నాను (యోహాను 14:27)

పై వాగ్దానం ప్రకారం యేసుక్రీస్తు అనుగ్రహించిన సమాధానం పొందిన అనేక క్రైస్తవులు నేడు లోకంలో సజీవ సాక్షులుగా వున్నారు. మరనేకులు సాక్ష్యంగా జీవించి ప్రభువు నందు నిద్రించిరి.

మేమును మా బ్రతుకు కాలంలో ఆయన లోకంపై చూపిన తన అపార ప్రేమను ప్రకటింపబద్ధులమై యున్నాము. ఆయనను గూర్చి అందరూ తెలుసుకొనుటకు పరిశుద్ధ గ్రంథమైన బైబిలును సంపూర్తిగా చదివి గ్రహించి దాని ప్రాశస్త్యాన్ని చాటాలనే మా ఆకాంక్షను నెరవేర్చువారిలో మీరూ ఒకరవాలని ప్రభువును వేడుకొంటున్నాము.

బైబిలు (యేసుక్రీస్తు)ను చదివి, రుచి చూచి తెలుసుకొను ప్రతిదినం తప్పనిసరిగా పాటించాలి. ప్రపంచంలో అనేక విషయాలను గూర్చి వ్రాసిన గ్రంథాలు, పుస్తకాలు చదువుతున్నాము. బైబిలును మతపుస్తకంగా భావించక కనీసం ఒక పుస్తకంగానైనా భావించి, చదవాలని క్రైస్తవులు చెప్పుట భావ్యం. అలా మనకు తెలిసిన అనేక స్నేహితులకు, బంధువులకు చెప్పుట క్రైస్తవ లక్షణం. అందరూ దేవుని పిల్లలేయని క్రైస్తవులు గుర్తెరగాలి.

"యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచూ మీ యెడల (క్రైస్తవుల) దీర్ఘశాంతము గలవాడైయున్నాడు. (2 పేతురు 3:9)

అందరూ మారుమనస్సు పొందాలంటే క్రైస్తవులు ప్రకటింపబద్ధులు. అందరికిని ప్రకటించే పని దేవుడు మనపై పెట్టారు. యేసుక్రీస్తు పరలోకానికి వెళ్తూ మనకు అప్పగించారు. సర్వలోకానికి ఆయనను తెలియజేయమన్నారు. సర్వలోకానికి దేవుని ఉద్దేశ్యం తెలియాలి. అందరూ దేవునిని తెలుసుకోవాలి ఎందుకంటే....

"ఇప్పుడైతే అంతటను, అందరునూ మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు. ఎందుకనగా తాను నియమించిన మనుష్యుని (యేసుక్రీస్తు) చేత నీతిననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును నిర్ణయించియున్నాడు. మృతులలో నుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికినీ ఆధారము కలుగజేసియున్నాడు. (అపొ॥ 17: 30,31)

పై దేవుని వాక్యమును బట్టి క్రైస్తవులు లోకంలో గల దేవుని పిల్లలందరు సహోదరులని తెలుసుకున్నవారై దేవుడే మనందరకును తండ్రియని ప్రకటిస్తారు. యేసుక్రీస్తు దేవుని కుమారుడని, మనందరకు జ్యేష్టుడని ఆయనను నమ్ముట మనస్సు మారుపేయని ప్రకటించువారే క్రైస్తవులు. అటువంటి వారే బైబిలును గ్రహించినవారు.

**క్రైస్తవులు ఎలా ఉండరాదు? ఎలా ఉండాలి?**

మనమంతా క్రైస్తవులమగుటకు కారణము ఇంతవరకూ చదివిన కొంత వివరణలో తెలుసు కున్నారని నమ్ముతున్నాం. మరి మనమెలా ఉండరాదో కూడా బైబిలు నందు దేవుడు వ్రాయించి, మనలను జాగ్రత్తపడమని హెచ్చరించుట ఆయనకు మనపైగల అపారప్రేమకు నిదర్శనం.

మీలో ఎవడును నరహంతకుడుగా గాని, దొంగగాగాని, దుర్మార్గుడుగా గాని పరులజోలికి పోవువాడిగా గాని బాధ అనుభవింపతగదు. 1 పేతురు 4:15.

మనమేమైనా బాధలు అనుభవిస్తే అవి క్రీస్తు కొరకే కావాలి. పై వాక్య ప్రకారం మాత్రం మన బాధలు తెచ్చుకోరాదు. అలాంటి బాధలు తెచ్చుకున్న వారుక్రీస్తువారు కాలేరు. క్రైస్తవులైన తరువాత ఎవరైన అలా పాత అలవాట్లతో పాత జీవితాలు గడిపితే క్రీస్తువారు ఎట్లవుదురు. ఎవరైన అలా శరీరాశలకులోనై బ్రతుకు సాగిస్తే ఇది చదివిన తరువాతైనా పూర్ణహృదయంతో యేసుక్రీస్తుని వేడుకుని మార్పుకై ప్రార్థిస్తే ఆయన మిమ్మును తప్పకమార్చగలరు.

తీర్పు దేవుని ఇంటివద్దే ఆరంభమగు కాలము వచ్చియున్నది. అది మన యొద్దనే (క్రైస్తవుల) ఆరంభమైతే దేవుని సువార్తకు అవిధేయులైన వారి గతి యేమవును? 1 పేతురు 4: 17.

దేవుని తీర్పు అనే ఉగ్రతకు క్రైస్తవులే చోటిస్తే సువార్త తెలియని వారి గూర్చి దేవుని ఆవేదనే పై వాక్యం. మారుమనస్సు లేని అనేకుల యెడల దేవుడు దీర్ఘశాంతం కలిగిఉన్నాడు. అవకాశం ఇస్తున్నాడు. మార్పు చెందుతూ దేవుని చిత్త ప్రకారం సంపూర్ణులగుటకు సాగిపోవుటే క్రైస్తవ లక్షణం.

మనం జీవించి ఉండగానే ఎలా ఉండాలో పౌలు ద్వారా పరిశుద్ధాత్మ వ్రాయించిన ఈ మాటే మనకు ఆచరణ కావాలి, ఆదరణ కావాలి.

క్రీస్తునందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచు, మా ద్వారా ప్రతిస్థలమందు ఆయనను గూర్చి జ్ఞానము యొక్క సువాసనను కనపరచుచున్న దేవునికి స్తోత్రము. రక్షింపబడు వారిపట్లను నశించు వారి పట్లను మేము దేవునికి క్రీస్తు సువాసనయై యున్నాము. నశించు వారికి మరణార్థమైన మరణపు వాసనగాను, రక్షింపబడువారికి జీవార్థమైన జీవపు వాసనగాను ఉన్నాము.

పై మాట గ్రహిస్తే క్రైస్తవులు క్రీస్తు సువార్తను లోకానికి

(తరువాయి 4వ పేజీలో...)

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

## ఎడిటోరియల్

సంపుటి:1 సంచిక:3 సెప్టెంబర్ 18, 2006



**సంఘపెద్దలకు,కాపరులకు, విశ్వాసులు,క్రైస్తవనాడు పాఠకులకు కృతజ్ఞతాభివందనములు.**

**మీ**రంతా మాపై చూపిన ఆదరణకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. నేను, నా కుటుంబం, క్రైస్తవనాడులో ప్రకటింపబడిన స్నేహితులైన సహోదరులు అందరి తరపున కృతజ్ఞత చెప్పుచున్నాము. క్రైస్తవనాడు టీమ్ అంతా లోకంలో చిన్నవారమే! మీ ఆదరణే పెద్దదై మమ్మల్ని ప్రభువు నందు నడుపుతుందని నమ్ముతున్నాము.

యేసుక్రీస్తు మాపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తామని తెలియజేసుకుంటున్నాము. నాకు తెలిసినంత మట్టుకు మాత్రమే గాక మీరందరూ కూడి, నాపై అభిమానం చూపి, ఆయనను మరింత ఎక్కువగా ప్రకటించునట్లు సహాయం చేసి సహకరిస్తారని బావిస్తున్నాను. ప్రభువు నందు నేనెంతో చిన్నవాడినని, ఎంతో తెలుసుకోవలసిన వాడననే తలుస్తాను. యేసుక్రీస్తును ఘనంగా ప్రకటించుటయే నా పని. ఆ పనిలో నాకు ఎటువంటి అవరోధాలు కలుగకుండునట్లు మీరంతా మీ...మా... క్రైస్తవనాడు కొరకు మీ ప్రార్థనలలో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాను. మీ అందరి ప్రార్థనల వలన సహాయం వలననే 'క్రైస్తవనాడు' అతివేగంగా అందరి హృదయాలను ప్రభువునందు ఆనందింపజేయగలిగిందని నమ్ముతున్నాను. నా శాయశక్తులా ప్రభువు నమ్మకాన్ని వమ్ముచేయకుండా నడుపుటకు ప్రయత్నిస్తాను. యేసుక్రీస్తును ఘనంగా ప్రకటించునపుడు అనేక ఆటంకాలు సహజం. వాటిని అధిగమించునట్లు అధిగమించి అనేకులను ప్రకటించునట్లుండాలంటే మీ సహకారం ఎంతైనా అవసరం. పత్రిక విషయమై కొందరు పెద్దలను కలిశాను. మరికొందరిని కలవాల్సివుంది. సమయాన్ని బట్టి వీలుచేసుకుని కలుస్తాను. పెద్దలైన వారు అర్థం చేసుకుంటారని తలుస్తాను. క్రైస్తవనాడు పేపర్లను మేము మీటింగుల్లోనూ, సువార్త సభల్లోనూ, ఆదివారం చర్చిల దగ్గరనూ ఇస్తూ, పత్రిక 15రోజులకొకసారి వస్తుందని చెప్తూ పత్రిక ధరను చెప్తున్నాము. కొందరు ధర చెప్పగానే వెనక్కి ఇచ్చేస్తున్నారు. అయినా మేము వారిని ప్రేమించి ఇస్తున్నాము, మమ్మును ప్రభువు ప్రేమించాలి కాబట్టి. క్రైస్తవులకు విశాఖలో ఉచితంగా అనేకపత్రికలు లభించవచ్చు. క్రైస్తవనాడు మీకు ప్రభువును ఘనంగా ప్రకటించే పేపర్‌గా కనబడితే ధర చెల్లించుటకు ఇష్టపడి, సువార్తకు సహకరించండి. అనేక వస్తువులకు, పుస్తకాలకు మనం ప్రతిదినం ఖర్చు పెడతాం. క్రీస్తును ఘనంగా ప్రకటించే పేపర్ క్రైస్తవనాడును ఆ లిస్టులో చేర్చండి. మరిచిపోరు కదూ...

మీ సలహాలు, సూచనలు చెప్పి పత్రికాభివృద్ధికి దోహదపడింది. తొలి పత్రికను, మలి పత్రికను ఆంధ్రదేశములో అనేక ప్రాంతాలకు పరిచయం చేసిన ప్రభువైన యేసుక్రీస్తుకు, తండ్రియైన దేవునికి నేను, నా స్నేహితులు, నా కుటుంబం ఎల్లవేళలా కృతజ్ఞతాస్తుతులు చెల్లించుకుంటున్నాము... ఆమెన్...

మీ...

# దేవుని జ్ఞానం-మానవ విజ్ఞానం

**'క్రైస్తవనాడు' ద్వారా అనేకులకు మేలు కలుగునట్లును, బైబిలులో ఎప్పుడో వ్రాయబడిన దేవుని మాటలే నేటి మానవ విజ్ఞానమని నిరూపించే చిన్ని ప్రయత్నమే 'దేవుని జ్ఞానం- మానవ విజ్ఞానం'.**

నేటి శాస్త్రజ్ఞులు ఈ విశ్వమంతా ఒక మహా ప్రేలుడు వల్ల అనగా మహాశబ్ధం వల్ల (బిగ్ బేంగ్ థియరీ) ఏర్పడిందని 80 దశకాల్లో ప్రకటించారు. దానిని ప్రజలు నమ్మారు, నమ్ముతారు కూడా. నేటి శాస్త్రప్రపంచం ఏది ప్రకటిస్తే అది లోకమంతా విశ్వసిస్తుంది. దీనికి వివరణ బైబిలునందున్నదా అని చూస్తే నేటి మానవ విజ్ఞానానికి సరిపోల్చు దేవుని వాక్యం (శబ్ధం) నూతన నిబంధనలో కలదు.

**"ప్రపంచములు దేవుని వాక్యము (శబ్ధం) వలన నిర్మాణమైనవనియు, అందును బట్టి దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదనియు విశ్వాసము చేత గ్రహించుకొనుచున్నాము** (హెబ్రీ 11:3)

పై వచనం నేటి శాస్త్రానికి ఎంతగా సరిపోయిందో చూశారు. కనబడే ఈ విశ్వమంతా కనపడని పదార్థము వలన ఏర్పడిందని, ఎటువంటి వ్యయ ప్రయాసలు లేకుండా దేవుని జ్ఞానగ్రంథమైన బైబిలును విశ్వసించు క్రైస్తవులు సులువుగా తెలుసుకుంటున్నారు. తండ్రియైన దేవుడు మానవులకు కనబడరు. కనపడలేదని ఆయన లేడనుటకు ఆస్కారం లేదు. కనబడే ఈ మహా విశ్వమంతటిలో మన కంటికి కొంతమాత్రమే కనపడుతుందని నేటి శాస్త్రమును బట్టి మనకు తెలుసు. మరి కనపడకుండా ఉన్న మిగతా విశ్వమంతా లేదనగలమా? అలా అనలేని పరిస్థితుల్లో మనమున్నాము. ఇది విజ్ఞానయుగము కాబట్టి నిరూపంచుట సులువు. ఈ మహావిశ్వమంతా తనలో వున్న నక్షత్ర, గ్రహ సముదాయములతో మహావేగంగా పరిభ్రమిస్తున్నట్లు మనకు తెలుసు. విశ్వంలో వున్నవన్నియు అతి వేగంతో తిరుగుతున్ననూ ఒకదానికొకటి ఢీకొన్నట్లుగా తిరుగుట లేదు. అంతా ఒక క్రమంలో తిరుగుచున్నట్లు తెలుసుకుంటున్నాము. ఏవైనా ఒక క్రమం పాటించాలంటే వాటంతటవే క్రమం పాటించలేవని జ్ఞానులు సులువుగా గ్రహిస్తారు. వాటిని అలా క్రమబద్ధీకరిస్తూ త్రిప్పే శక్తినే ఆస్తికులు (దేవుని నమ్మినవారు) దేవుడంటారు. శాస్త్రవేత్తలలో కొందరు ఏదో ఒక అతీతశక్తి కలదని చెప్పుదురు కానీ దేవుడని ఒప్పుకొనుటకు వారికి గల ఈ లోకజ్ఞానం, పరిస్థితులు అడ్డురావచ్చు. ఎవరిష్టం వారిది కాబట్టి వారిని గురించి మనం చర్చించరాదు, తప్పు పట్టరాదు. దేవుని జ్ఞానం గల బైబిలును బోధించుచు వారికి బైబిలు ప్రాముఖ్యతను ప్రకటించుటే మనం చేయగలం కాబట్టి క్రైస్తవులు అలా చేయడం మేలు. బైబిలులో గల దేవుని జ్ఞానంలో కొంత మాత్రమే మానవులు విజ్ఞానంతో తెలుసుకోగలుగుతున్నారని ఎరుగునట్లు సర్వలోకానికి ప్రకటించుటయే క్రైస్తవుల విధి. ఇంతవరకు మీరు పైన చదివిన వాటికి వివరణ బైబిలులో వరుసగా చూసి దేవుని మహిమపరుద్దాం.

ఆయన కలిగించిన విశ్వం గురించి పూర్తిగా తెలుసుకోలేని మానవజ్ఞానం ఆయనను ఎట్లు తెలుసుకొంటుంది? ఆలోచించండి.

**"ఆయనను గూర్చి మనకు వినపడుచున్నది మిక్కిమెల్లనైన గుసగుస శబ్ధము పాటిదే గదా; గర్జనలు చేయు ఆయన మహాబలము ఎంతైనది గ్రహింపగలవాడెవడు?"** (యోబు 26:14).

పై వాక్యం వ్రాయబడి నేటికి సుమారు 3800 సంవత్సరాలు గడిచినట్లు. అంటే క్రీ॥పూ॥ సుమారు 1800 సంవత్సరాల నాటివని చరిత్ర చెప్తోంది.

**"సూర్యచంద్రులారా ఆయనను స్తుతించుడి. కాంతిగల నక్షత్రములారా, మీరందరు ఆయనను స్తుతించుడి"** (కీర్తనలు 148:3)

**"పరమాకాశములారా, ఆకాశము పైనున్న జలములారా ఆయనను స్తుతించుడి"**

**"ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచియున్నాడు. ఆయన వాటికి కట్టడ నియమించెను. ఏదియు దానినతిక్రమింపదు"** (కీర్తన 148:6)

సూర్యచంద్ర నక్షత్రాలు, ఆకాశ మహాకాశాలు మొదలగువాటన్నింటికీ దేవుడు కట్టనియమించినట్లు చదివారు. అవేవీ ఆయన మాటను జవదాటుట లేదని మనం హాయిగా ఎటువంటి ఉపద్రవం లేకుండా భూమిపై జీవించుట వలన నిదర్శనంగా కనబడుతుంది.

**"భూమికి ఆజ్ఞనిచ్చువాడు ఆయనే"** (కీర్తన 147:15)

దేవుని శక్తిని గూర్చి, మహిమను గూర్చియైనను తక్కువగా మాట్లాడుట మానవులకు తగదు. ఆయన జ్ఞానమును, శక్తిని తెలుసుకొనుటకు మానవజ్ఞానం సంఖ్యలు సరిపోవని మనం తలంచవచ్చును. కారణమేమంటే ఆధునిక శాస్త్రవేత్తలు నక్షత్రాల సంఖ్యను, విశ్వంలో వాటి మధ్య దూరాలను, విశ్వం మొత్తం ఎంతుంటుందనే విషయాలకు లోకానికి ప్రకటించునపుడు కొన్నిసార్లు ఒకటో అంకె వేసుకొని దాని ప్రక్కన 20 సున్నాలు అనో 24 సున్నాలు పెట్టుకోమనో చెప్పుట మనకు తెలిసిన సంగతే! విజ్ఞానం లోకంలో వెల్లివిరయక మునుపు నక్షత్రాల సంఖ్యను కొందరు వారికి ఎన్ని అనిపిస్తే అవే సంఖ్యలు చెప్పి నమ్మించేవారు. తరువాత దినాల్లో అవి కొట్టివేయబడ్డాయి. బైబిలునందు వాటి విషయమై దేవుడు ఏమని వ్రాయించాడో చూడండి.

**"నక్షత్రముల సంఖ్యను ఆయన నియమించియున్నాడు. (మనకు తెలియదు మనం చెప్పలేం - మనం నియమించలేదు గనుక) వాటికన్నింటికి పేరులు పెట్టుచున్నాడు. మన ప్రభువు గొప్పవాడు ఆయన అధిక శక్తి గలవాడు"** (కీర్తనలు 147:4,5)

విజ్ఞానం అంటూ శాస్త్రవేత్తలు ఒకప్పుడు ఒకలా, ఇంకొకప్పుడు ఒకలా నక్షత్రాల సంఖ్యలు ప్రకటించుట మనకు తెలుసు. ఇంకా ఎన్ని నక్షత్రాలున్నాయో చెప్పలేము అనుట కూడా మనకు తెలుసు.

క్రీ॥పూ॥ సుమారు 800 సంవత్సరాల క్రితం దావీదు మహారాజు దేవుని స్తుతిస్తూ పలికిన మాట ఆస్తికులకు ఎంతో ఆనందింపజేస్తుందనుటలో ఎటువంటి సందేహమక్కరలేదు. ఆయన ఎంత చక్కగా దేవుని గొప్పదనం ఒప్పుకున్నాడో చూశాము. ప్రియులారా మనమూ అలా దేవుని ఆధిక్యతకు మన జీవితాలలో చోటిస్తే ఎంతో మేలు. సైన్సుకి అందని అనేక సంగతులు దేవుని జ్ఞాన గ్రంథమైన బైబిలునందు గలవు. మీరు కూడా మాతో పాలివారై పరిశోధించి అనేకులకు తెలియజేయునట్లు సహకరిస్తారని మీ... మా.. క్రైస్తవనాడు ఆశిస్తోంది... పంపి సహకరిస్తారు కదూ!

**(క్రైస్తవనాడులో వ్రాయబడిన బైబిలు సంవత్సరాల లెక్క క్రైస్తవ పండితులు తమ గ్రంథాలలోచెప్పగా వాటిని ప్రామాణికంగా తీసుకుని వ్రాయబడినవని గమనించగలరు)**

# దేవుడు ప్రేమాస్వరూపి

యేసుక్రీస్తునందు ప్రియసహోదరులైన 'క్రైస్తవనాడు' పాఠకులకు వందనాలు. 'క్రైస్తవనాడు' పత్రికను మీరు ప్రేమించి, ఆదరించి ప్రోత్సహిస్తున్నారని తెలియజేయుటకు సంతోషించుచున్నాను.

బైబిలు గ్రంథము అంతటిలో ప్రేమను గూర్చిన విషయము అత్యంత ప్రాముఖ్యమైనదైయున్నది. ఆ దేవుని ప్రేమ సంపూర్ణంగా యేసుక్రీస్తు ద్వారానే బయలుపరచబడినదని మనందరికీ తెలిసు!

ఈ సృష్టిలో ప్రేమను మానవులలోనే కాక అనేక జీవరాసులలోనూ, చివరకు క్రూరజంతువులలో కూడా చూస్తున్నాము. నేడు సమాజంలో స్నేహితుల మధ్య, భార్యాభర్తల మధ్య ప్రేమను గమనించగలము. ప్రేమకు నిజమైన అర్థం త్యాగము.

దేవుడు మనలను ప్రేమించి, తన యొక్క ఏకైక కుమారుడైన యేసు క్రీస్తును బలిగా త్యాగము చేసి తన ప్రేమను వెల్లడిచేసెను (యోహాను 3:16) దయచేసి యెషయా 53వ అధ్యాయం చదవండి. మనము ఆయనను ప్రేమిస్తే ఏమి చేయాలో బైబిల్‌నందు ఆయనే తెలియజేసెను (1 యోహాను 5:3). ఆయనను ప్రేమించడం అనగా ఆయన చెప్పినట్లు చేయాలి.

యోహాను 21:15-18లో యేసుక్రీస్తు తన శిష్యుడైన పేతురుతో ఒకే ప్రశ్న "నీవు నన్ను ప్రేమించుచున్నావా? అని ముమ్మారు అడిగి, ప్రేమిస్తున్నాను అని జవాబు చెప్పిన పేతురునకు తన పనిని అప్పగించెను.

**1. నా గొర్రెపిల్లలను మేపుము** (చిన్నపిల్లలను గూర్చి) (సామె 22:6)

**2. నా గొర్రెలను కాయుము** (యవ్వనస్తులను గూర్చి) (ప్రస 11:9), కీర్తనలు 119:9)

**3. నా గొర్రెలను మేపుము** (వృద్ధులను గూర్చి) (కీర్త 92:15)

వీని సంపూర్ణ అర్థం దేవుని పిల్లలైన విశ్వాసులకు వాక్యమనే ఆహారమిచ్చి పెంచుమని తెలియజేసెను.

అనగా ఆయనను ప్రేమించడం అంటే ఆయన పని చేయడమే అని అర్థమవుతుంది.

రొట్టెవలన శరీరమే కాపాడబడుతుంది. కానీ వాక్యము వలన వారి ఆత్మ కాపాడబడుతుంది. అందుచేత బైబిల్ నందు ఆహారము కంటే వాక్యమునకే

> **భార్య తన భర్తను ప్రేమించి ఆయన డ్యూటీ నుంచి రాగానే 'ఐ లవ్ యూ' అనేడైలాగు 10 సార్లు చెబితే సరిపోతుందా? సరిపోదు! మరేం చేయాలి. ఆయనకు నచ్చిన పని చేయాలి. అప్పుడే ఆ స్త్రీ తన భర్తను ప్రేమిస్తున్నట్లు తెలుస్తుంది. అనగా మాట+క్రియ ఉండాలి**

ఎక్కువ ప్రాధాన్యతనిచ్చిరి (అపో 6:2) (మత్తయి 10:30) (రోమా 14:17) శరీర ఆహారము లేనియెడల ఆకలి మంటతో మాత్రమే మరణిస్తారు. కానీ వాక్యమనే ఆహారం లేనియెడల నిత్యం మండే మంటల్లో (నరకానికి) వెళ్లిపోతారు.

దేవుడు వాక్యమనే ఆహారం పంచే పనిని ఆయనను ప్రేమించే వారికే అప్పగించారు. ఆయనను ప్రేమించే వారెవరో ఆయనకు బాగా తెలుసు (1 కొరి 8:3)

క్రీస్తు ప్రేమను అర్థం చేసుకుని ఆయన పనిని ఎవరు చేస్తారో వారిని దేవుడు దీవించి ఇతరులకు ఇచ్చేవారిగా చేస్తారు (ద్వితీ 15:6; 28:12,14; కీర్తనలు 37:25; సామెతలు 8:21; ఎఫెసి 3:19-21).

యేసుక్రీస్తు శరీరధారిగా ఈలోకంలో జీవించిన కాలంలో తండ్రి పనులకు ఆహారము కంటే, కన్నవారి కంటే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు.


యోహా 4: 32-34; లూకా 2:48-49; అందుకే మన పెద్దలు 'వర్క్ ఈజ్ వర్షిప్' 'పనియే ప్రత్యక్ష దైవమని' అన్నారు. అన్ని పనులు దైవానికి చెందవు. చెందేది ఒక్క దేవుని పని మాత్రమే! మిగిలినవి కూటి కొరకు, అవి కోటి విద్యలన్నారు.

ఉదాహరణకు భార్య తన భర్తను ప్రేమించి ఆయన డ్యూటీ నుంచి రాగానే 'ఐ లవ్ యూ' అనే డైలాగు 10 సార్లు చెబితే సరిపోతుందా? సరిపోదు! మరేం చేయాలి. ఆయనకు నచ్చిన పని చేయాలి. అప్పుడే ఆ స్త్రీ తన భర్తను ప్రేమిస్తున్నట్లు తెలుస్తుంది. అనగా మాట+క్రియ ఉండాలి (1 యోహాను 3:18)

పౌలు భక్తుని ద్వారా దేవుడు ప్రేమ యొక్క విలువను తెలియజేసెను. దేవదూతల భాషలతో మాట్లాడినను, ప్రవచించే కృపావరములు కలిగినను మర్మాలను వివరించే జ్ఞానం కలిగినను, బీదల పోషణకై ఆస్తి అంతయూ ఇచ్చినను ప్రేమలేని యెడల అనగా ఆయన పనిచేయని యెడల ఇవన్నియూ వ్యర్థమే అని తెలియజేసెను.

నేటి దినాల్లో కొందరు పైవాటితోనే సంతృప్తి చెందుచున్నారు. కానీ బైబిల్ వాటితో పాటు దేవుని పనిని చేస్తేనే మేలుంటుందని లేని యెడల వారికి అంతా వ్యర్థమేనని స్పష్టముగా తెలియజేస్తుంది (మత్తయి 7: 21-23)

దేవుడు ప్రేమస్వరూపి 1 యోహాను 4: 8,9,16,20,21 అందు చేతనే, ఆయన తన ప్రియకుమారుడైన



యేసుక్రీస్తును, మనము పాపులుగానూ, బలహీనులు గానూ, శత్రువులుగానూ ఉండగా, మన కొరకు అతి ఘోరమైన నిందలకు, హింసలకు, వేదనలకు చివరకు మరణమునకు అప్పగించెను. దీనిద్వారా ఆయన ప్రేమ ఎట్టిదో తెలియుచున్నది (రోమా 5:8; 1 యోహాను 3:16)

మనము ఆయనను ప్రేమిస్తే తోటి సహోదరులను ప్రేమించాలి. అలా ప్రేమిస్తేనే ఆయనను ప్రేమించినట్లు, అనగా మనము పాపులమై యుండగా ఆయన మలను ఎంతగా ప్రేమించి రక్షణ ఇచ్చారో అలాగే మనమును రక్షణ లేని మన సహోదరులను వారి వ్యర్థ ప్రవర్తనకు ఏమాత్రమును నొచ్చుకొనక వారికిని సువార్త ప్రకటించి అగ్నిలో నుండి కొందరినైనా రక్షించాలి (యూదా 23, సామెతలు 11:30; 24:11)

అనేకులు వారి సొంత కార్యములే చూసుకొనుచున్న నేటి దినాల్లో (ఫిలి 2:4,21) మన వంతు బాధ్యతగా, మనము కూడా దేవుని ప్రేమిస్తున్నందుకు క్రియారూపక ఋజువుగా మన క్రైస్తవనాడు ప్రకటించు సువార్తలో పాలుపంచుకుంటూ కలిసి పనిచేద్దాము. ఆవిధంగా కూడా దేవుడు సిద్ధపరచిన దీవెనలకు వారసులమగుటకు ఇష్టపడదాము. అట్టి అవకాశమును దేవుడు మన కుటుంబములకు దయచేయును గాక!

**- జె.స్టీవెన్,** ఆరిలోవ, విశాఖ- 40

## క్రైస్తవులు

(2వ పేజీ తరువాయి...)

వెదజల్లు వారని తెలుస్తుంది. క్రీస్తు జ్ఞాన సువాసనను వెదజల్లుచూ సువార్త ప్రకటించు నపుడు మనమీ లోకానికి తీర్పు తీర్చువారము. మనం ప్రకటించు సువార్త నశించు వారికి మరణపు వాసనగా,రక్షింపబడువారికి జీవార్థమైన వాసనగా ఉంటుంది. లోకానికి తీర్పు చెప్పేటటువంటి సువార్త ప్రకటించు క్రైస్తవుల పాదాలు సుందరమైనవి. ప్రియులారా మీరు ప్రతిరోజు కొందరికైనా లేక కనీసం ఒకరికైనా సువార్త చెపుతున్నారా? లేకపోతే శ్రమ, అని వ్రాయబడింది జాగ్రత్తసుమా! దేవుడు మనలను ఎప్పుడూ గమనిస్తుంటారు. దేవుడు తన కుమారుని సహవాసమునకు పిలిచి తన కుమారుని పేరు మనకు పెట్టారు కాబట్టి ఆ కుమారుని మనము ప్రకటింపబద్ధులైయున్నాము.క్రైస్తవులకు గృహాల లోను, మందిరాలలోను, మీటింగుల లో చెప్పబడేది వారిని క్రీస్తులో ఎదిగించుట, బలపరచుట మాత్రమే! క్రీస్తును ఎరుగని వారికి క్రీస్తును తెలియ చేయుటే సువార్త. క్రీస్తు మనకు చెప్పిన పని, చేయమన్న పని ఇదొక్కటే. సువార్తను ఎరుగని వారికి బోధించు వారే పనివారు. అటువంటి పనివారే జీతమునకు పాత్రులు. ప్రతిరోజూ సువార్త చేయని వారు అపాత్రులే సుమా. సువార్త చేస్తూ క్రీస్తు ఇచ్చు జీతానికి పాత్రులయ్యేవారే. క్రీస్తువారు, క్రైస్తవులు, వారికి కుదరని పక్షమున సువార్తికులకు సహాయపడాలి. క్రైస్తవులు ఎల్లవేళలా సంతోషంగా ఉంటూ క్రీస్తును ప్రకటించాలని ప్రభువైన యేసుక్రీస్తు నామములో తండ్రియైన దేవుని వేడుకుంటున్నాము. సువార్త చేయాలనే ఆశ కలిగి అవకాశము లేని వారికి క్రైస్తవనాడు ఆహ్వానం పలుకుతుంది. మన ప్రభువైన యేసుక్రీస్తును తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మతగినవాడు. 1కొరింథి 1 : 9

## 'క్రైస్తవనాడు' ద్వారా ఆధ్యాత్మిక లేక సామాజికంగా మీరేమైనా చెప్పాలన్నా మరియు సువార్త సభల ప్రకటనలకై ప్రాంతాల వారీగా సంప్రదించవలసినవారు

**వై.కె.రాజు,** 9849134647, 0891-6575527(రె)
**పాస్టర్ జె.స్టీవెన్,** 9848709352, ఆరిలోవ, విశాఖ
**పాస్టర్ బి.ఎలీషా,** 0891-2737214, మధురవాడ
**డి. ఐజక్,** ఆరిలోవ కాలనీ, విశాఖ
**పాస్టర్ ఎం.భాస్కర్,** కడప, 9866368503

**పాస్టర్ వి. ప్రసాద్‌పాల్,** అగనంపూడి, విశాఖ
**జె.సుందరబాబు,** 0891-6943095 పాతగాజువాక
**కె.నిత్యానందం,** పాలఖండ్యాం, శ్రీకాకుళం
**పి. గమలీయేలు,** చంద్రయ్యపేట, శ్రీకాకుళం
**కె. మరియరాజు, మేరీరాణి,** విజయవాడ, 9866282900

**పాస్టర్ వరప్రసాద్,** 9849939375, విజయనగరం
**ఎం.మోహన్‌పాల్,** 9949704202, పార్వతీపురం
**కె.సామ్యూల్‌రాజు,** 9393261632, తూ.గో.జిల్లా
**ఆర్.చందరరావు, ఈశ్వరమ్మ** పొందూరు, శ్రీకాకుళం
**డానియేలు,** అరకు; **సామ్యేలు,** దముకు, ఈతమానువలస
**పాస్టర్ ఎన్.బి.అనుగ్రహం,** ఆర్.కె.పురం, విశాఖ, 9247279195

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**



# చాకిరేవు



- ఎడిటర్

గత సంచికలో "మహిమ ఎవరికి"లో కొంత చదివి తెలుసుకున్నారని తలుస్తూ ఇప్పుడు మీకోసం మరికొంత వివరణ....

## సంఘాలలో... కార్యక్రమాలలో... సభలలో...

# మహిమ ఎవరికి?

ప్రియులారా, నేడు ప్రభువును మహిమపరచవలసిన కార్యక్రమాల్లో మహిమ ప్రభువుకు కలుగజేస్తున్నామా అని ఆలోచింపజేయుటే ముఖ్యోద్దేశం. ముందుగా బైబిలునందు క్రీస్తు శిష్యులు ఆయనను ఎలా మహిమ పరిచారో తెలుసుకుందాం.

అపొ॥ 2వ అధ్యాయంలో పేతురు ప్రసంగాన్ని గూర్చి అనేకసార్లు మీరు వినియుందురు. కూడియున్న అనేకులు పేతురు ప్రసంగం విని తమ తమ హృదయాల్లో ప్రభువైన యేసుక్రీస్తుకు వారు చేసినవి తలంచుకొని నొచ్చుకొనునట్లు వ్రాయబడింది. అలా నొచ్చుకున్నవారు పేతురును మేమేమి చేయాలని అడిగి తెలుసుకొని యేసును నమ్మి బాప్తిస్మం పొందినట్లు లేఖనాల్లో చదువుతున్నాము. ఆనాడు వారి ప్రసంగాలు విన్నవారు వారిని ఘనపరచలేదు. వారు ప్రకటించు యేసుని గొప్పతనం తెలుసుకున్నారు. యేసు కోసం వారి జీవితాలు మార్చుకున్నారు. అపొ॥ 2: 37-41లో గల లేఖన భాగ వివరణే మీరు చదివారు.

మరి నేటి ప్రసంగీకుల ప్రసంగాలు విన్నవారు ఎందరు క్రీస్తుకొరకు మారుతున్నారు. క్రీస్తునెరుగని వారు సభలకు ప్రసంగాలు వినుటకు వస్తున్నారా? వారిని సంఘాలలో గల విశ్వాసులు సభలకు తీసుకువస్తున్నారా? లేక సభలన్నీ విశ్వాసులతో మాత్రమే నిండి ఉంటున్నాయా? సభాస్థలమంతా విశ్వాసులే అయితే క్రీస్తుకేమి లాభం? మన సభల వలన ఎందరు క్రైస్తవులుగా తమ మనస్సులను మార్చుకుంటున్నారు? ఇవన్నియు జవాబులేని ప్రశ్నలే! ప్రతివారు సభలు జరుపునపుడు వారి సభలకు వేలల్లో వచ్చారని, లక్షల్లో వచ్చారని ప్రకటిస్తారు. అలా రావడం మంచిదే! వచ్చినవారందరూ క్రైస్తవులే కాకూడదని క్రీస్తునెరుగని వారూ రావాలనే నా ఉద్దేశం. సంఘాలలో గల క్రైస్తవులు తమ స్నేహితులు, బంధువులైన క్రీస్తునెరుగని వారిని తీసుకువస్తే మేలు. వారు ప్రసంగీకుల మాటలు విని ఆలోచించి క్రీస్తునెరుగుటకు ఆస్కారమేర్పడుతుంది. దానికి మాదిరి దేవుడు బైబిలునందు వ్రాయించిన వచనం చూస్తే మనకు ఆశ్చర్యం కలగాలి. కొర్నేలీ అన్యుడై (క్రీస్తుని నమ్మనివాడు) యుండి చేసినది క్రైస్తవులకు ఆదర్శం కావాలనే దేవుడు తన గ్రంథంలో వ్రాయించిన లేఖనభాగం.

*"అప్పుడు కొర్నేలీ తన బంధువులను, ముఖ్య స్నేహితులను పిలిపించి వారి కొరకు కనిపెట్టుకొనియుండెను"* (అపొ॥ 10:24).

> ***నిర్వాహకులు చివరిగా ఇప్పుడు ముఖ్య ఘట్టంలోకి వెళ్తున్నామని ప్రసంగీకుని పొగుడుతూ ఆయనకు ప్రసంగాన్ని అప్పజెపుతారు. అదే ముఖ్య ఘట్టమైతే మరి అంతకు ముందు జరిగిన పాటలు, ప్రార్థనలు, ఇతరులు చేసిన ప్రసంగాలు ఎందుకూ కొరగానివా? వాటివలన, అవి చేసిన వారి వలన ప్రభువుకు మహిమ రాదా? అటువంటప్పుడు అవి చేయడమెందుకు? ఆలోచించండి.***

కొర్నేలీ తన గృహ కూటమికి అన్యులను పిలిపించి పేతురు కొరకు ఎదురుచూస్తే మరి క్రైస్తవులమైన మనం అలా సభలకు అన్యులకు తోడుకొని వెళ్తున్నామా? ఆలోచించండి! మేలైనది చేయండి ఇకపైనైనా అన్యులను సభలకు తీసుకెళ్లుట కంటే మనం క్రీస్తుకు చేసిన మేలు ఇంకేముంటుంది. అలా చేసిన వారంటే వారికి నా వందనాలు.

సభల్లో సమయం పాటించకపోవుట మనకు తెలియనిది కాదు. పాటలు, ప్రసంగాలు, ప్రార్థనల తరువాత సభను నిర్వర్తించువారు ఆనాటి ప్రసంగీకులని ఎంతగా హెచ్చిస్తారో అందరికీ తెలుసు. ఆయనకు అంతటి అదృష్టాన్నిచ్చిన యేసుక్రీస్తు గుర్తుకురారు. ప్రసంగీకుని కనుసన్నలలో మెదలుటే కొందరి ధ్యేయం. క్రీస్తు చూస్తున్నారని గుర్తెరగరు. నిర్వాహకులు చివరిగా ఇప్పుడు ముఖ్యఘట్టంలోకి వెళ్తున్నామని ప్రసంగీకుని పొగుడుతూ ఆయనకు ప్రసంగాన్ని అప్పజెపుతారు. అదే ముఖ్య ఘట్టమైతే మరి అంతకు ముందు జరిగిన పాటలు, ప్రార్థనలు, ఇతరులు చేసిన ప్రసంగాలు ఎందుకూ కొరగానివా? వాటివలన, అవి చేసిన వారి వలన ప్రభువుకు మహిమ రాదా? అటువంటప్పుడు అవి చేయడమెందుకు? ఆలోచించండి. ఎంతోమంది సభలకు వచ్చారని చెప్పుకొనుట కంటే, వచ్చినవారందరూ యేసుక్రీస్తును నమ్మునట్లు ఆయననే మహిమ పరచునట్లు ప్రసంగించుట మేలు. అటువంటి ప్రసంగాలు చేసిన ప్రసంగీకులే ధన్యులు. ఇక ప్రసంగాలు ముగిసిన తరువాత వారు వీరిని, వీరు వారిని పొగుడుతూ సన్మానాలు, సంబరాలు ఒకటే సందడి. క్రీస్తువారమైన తరువాత కూడా పాత అలవాట్లు మరిచిపోకపోవుట సమంజసమా?

క్రీస్తు తన శిష్యుల కాళ్లు కడిగారు. తన్ను తాను తగ్గించుకొన్న ప్రతివాడు హెచ్చింపబడునని చెప్పిన మాట మన బ్రతుకుకాలంలో మర్చిపోరాదు సుమా! మన ముందర బూర ఊదింపరాదు. అలా ఊదించుకొనుటకు ఇష్టపడిన వారు వారి ఫలము పొందియున్నారని క్రీస్తు చెప్పిన మాట గుర్తు చేసుకోవాలి. వారి ఫలం ఇక్కడే పొందితే ఇక క్రీస్తు ఇచ్చు ఫలం ఎలా పొందగలరు? ప్రియులారా క్రైస్తవులందరం క్రీస్తు ఇచ్చు ఫలం పొందేవారిగా ఉండాలనే నా ఆకాంక్ష. ఆయనిచ్చు ఫలం మనం ఊహించనంత గొప్పది. అది పొందుటకు ప్రయత్నించుటే క్రైస్తవ పోరాటము. సభ ముగిసిన తరువాత బయటకెళ్లువారు ముఖ్య ప్రసంగీకుని గూర్చి మాత్రమే తలచుకొనుచూ ఆయనను గూర్చి మాత్రమే తమ అభిప్రాయాలను మాట్లాడుదురు. యేసుక్రీస్తును ఏ కోశానా గుర్తుచేసుకోరు. కారణం ఏమందుము? సభా సమయంలో ఎక్కువశాతం క్రీస్తును మహిమ పరచక ప్రసంగీకుని మహిమ పరచుటకే వినియోగిస్తారు. వినువారికి అవే గుర్తుకు వస్తాయి కాబట్టి వాటినే మాట్లాడుచూ వెళ్లుట సహజం. క్రీస్తుకు మహిమగా జరిగితే క్రీస్తును మహిమ పరుస్తూ వెళ్తారనేది బైబిలు చదివినవారికి తెలియనది కాదు.

క్రైస్తవులు ఎవరికి వారు మహిమ పరచుకోకుండా, ఎవరి మహిమను వారు వెతుకకుండా ఉండునట్లు జాగ్రత్త పడాలి. మనము ప్రభువైన యేసుక్రీస్తుకు మహిమ తెచ్చేవారమై జీవిస్తూ ఉండాలి. ఆయన ఇచ్చు ఆధిక్యత ఇహమందును, పరమందును పొందువారమై ఉండునట్లు మన జీవితాలు మలచుకొందాం. ప్రభువు సదాకాలము మనకు తోడైయుండి నడిపించును గాక - ఆమెన్! (అట్లవు గాక)

**క్రైస్తవనాడు**
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంప్రదించండి (ఉ॥10గం॥ల నుండి సా॥ 7 గం॥ల వరకు)

హెడ్ ఆఫీస్ : 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, దుర్గాలయం వెనుక, హనుమంతువాక జంక్షన్, విశాఖపట్నం - 530 040, ఫోన్ : 0891 - 6575527, సెల్ : 98491 - 34647

బ్రాంచి ఆఫీస్ : సెల్లార్, రామలఖన్ కాంప్లెక్స్, సత్యం కంప్యూటర్స్ ఎదురుగా, నక్కవానిపాలెం, విశాఖపట్నం - 530 013, ఫోన్ : 0891-6532545, సెల్ : 9393121588

# బైబిల్ ప్రాముఖ్యత

ప్రియులారా ! బైబిలు చరిత్రలో ఆధారాలు కలిగిన గ్రంధమని మొదట మనం తెలుసుకోవాలి. మానవులు భూమిపై ఎలాపుట్టారు? ఎందుకు పుడుతున్నారో తెలియజేసే గ్రంథమే బైబిలు. బైబిలు నందు పూర్వ చరిత్ర వ్రాయబడింది. రాజుల పరిపాలన వ్రాయబడింది. అప్పటి సమకాలీన సమాజం గూర్చి వర్ణింపబడింది. సుమారు 1900 సం॥ల క్రితం సంపూర్ణంగా వ్రాసి ముగించబడింది. ఆనాటినుండి నేటి క్రీస్తుశకం 2006 సం॥ల వరకూ జరిగిన విషయాలు, మనం తెలుసుకొన్న విజ్ఞాన విషయాలను గూర్చి పోల్చి చూస్తే అనేక నిరూపణలతో బైబిలు ఘనమైనదిగా కనబడుతుంది. బైబిలు కలిగిన క్రైస్తవులు ధన్యులు.

పూర్వకాలంలో నానా సమయాలలో, ప్రవక్తలు, రాజులు, శాస్త్రులు, జ్ఞానులు, విద్యలేని పామరులు మొదలగు వారిచే వ్రాయబడినట్లు చరిత్రలో ఆధారాలు కలవు. అటువంటి బైబిలునందు వ్రాయబడిన మాటలు మానవులు తమ స్వంత ఆలోచనా జ్ఞానాలతో వ్రాయబడినవి అని తలంచుట తప్పు. ఎందుకంటే మానవులు ఎవరైనా, వారెంత జ్ఞానియైన, ఊహించి చెప్పువాడైనా చెప్పిన సంగతులు, వారు చేసినక్రియలు తరువాత తరము వారికి చులకనగా కనపడతాయి. అలా చెప్పబడినవి తరువాత తరాలలో పుట్టిన వారికి వెర్రితనంగా అనిపిస్తాయనుటలో సందేహమక్కరలేదు. ఉదాహరణగా ఒకనాటి జ్ఞానులు భూమిని ఎవరో ఒకరు మోస్తున్నారని నమ్మారు. తరువాత తరం భూమి కదలదని సూర్యుడే భూమి చుట్టూ తిరుగుచున్నాడని నమ్మారు. అయిన తరువాత వారు భూమి బల్లపరుపుగా ఉందని నమ్మారు. మనకు మునుపటి తరం వారు భూమి గుండ్రంగా ఉందని తెలుసుకున్నారు. అటు తరువాత భూమి సూర్యుని చుట్టూ తిరుగుతుందని, సూర్యుడు స్థిరుడని నమ్మారు. ఇప్పుడైతే సూర్యుడు కూడా తిరుగుచున్నాడని తెలుసుకున్నారు. ఈ విశ్వంలో గల గ్రహాలన్నీ బహువేగంగా పరుగెడుతూ తిరుగుచున్నాయని నేటి శాస్త్రవేత్తలు రుజువు పర్చారు. నేటి దినాలలో ఖగోళ రహస్యాలను కొంత మట్టుకు ఛేదించే అత్యాధునిక పరికరాలను, టెలిస్కోపులను మానవులు తయారుచేసుకు న్నారు. వాటిని బట్టి మాత్రమే మనకు కొంత జనం తెలుసుకొనుటకు ఆస్కారమేర్ప డింది. లేకపోతే మనల్ని ఇంకా అనేక కథలు చెప్పి మోసగించు వారికి లోటు ఉండదు. మనకు భూమి గురించి




తెలిసింది శాస్త్రవేత్తలు కొంత బయలు పరచిన తరువాత మాత్రమే! వీ టి గురించి బైబిలు నుందు కొన్నివేల సం॥లకు పూర్వమే వివరించబడింది. వాటిలో కొన్నింటిని చూడండి.

1. భూమి గుండ్రంగా ఉందని 2. శూన్యంలో భూమితోపాటు అన్ని గ్రహాలు సూర్య, నక్షత్రాలు ఉన్నాయని, 3. భూమి లోపలకు వెళ్ళేకొలదీ శిలలను కలిగించేంత వేడి ఉందని 4. భూమిని ఎవరూ మోయుటలేదని,

పై విషయాలు నిరూపిం చబడి నమ్మబడుతున్నాయి. అత్యాధునిక యంత్రాలు, పరికరాలు లేని పూర్వపు దినాలలో మానవులు (ప్రవక్తలు)నేటి శాస్త్రవేత్తలు నిరూపించిన పై విషయాలను గూర్చి చెప్పారంటే వారికి ఎవరు చెప్పి ఉంటారు? ఆలోచించండి. మానవులకు అంతటి జ్ఞానం, ఊహ ఉండదు. ఎందుకనే విషయం మనకు తెలుసు. ఈరోజు వ్రాయబడిన మానవ జ్ఞాన గ్రంథమేదైనా తరువాత తరాలో పుట్టి వారి జ్ఞానం ముందు వెలవెల బోతుంది. ఇది మనందరకును తెలిసిన విషయమే. మన తరంలోనే అనేక ఎలక్ట్రానిక్ వస్తువులు, సెలఫోన్‌లు, టివిలు, మొదలగు వస్తువులు దినదినం క్రొత్తక్రొత్త మార్పులతో వస్తున్నాయి. క్రొత్తవి పాతవాటిని వాడుటకు ఇష్ట పడని వాటిగా మార్చేస్తున్నాయి. ప్రపంచంలో తరతరానికి మార్పు చూస్తున్నాం. రైలు, విమానాలు, షిప్‌లు, సబ్‌మెరైన్ ఏవైనా కానీండి అన్నియు తరతరానికి మార్పు చెందు తుంటాయి. అవి మానజ్ఞానంతో కనిపెట్టబడినవి కాబట్టి, మానవ జ్ఞానం దినదినాభివృద్ధి చెందుతూనే ఉంటుంది. అందుకు సందేహమక్కరలేదు.

మానవులు తయారు చేసినవేమైనా మార్పు చెందవలసిందే జ్ఞానం పెరుగుతుంది. కాబట్టి, ఇక దేవుడు అనేవాడున్నాడని, ఆయన అనంత జ్ఞానియని, ఆయన జ్ఞానానికి మితిలేదని ఆస్తికులు (దేవుడు న్నాడనేవారు)నమ్ముట తప్పుకాదు. ఆ దేవుడెవరు? ఆయన మనలను చేస్తే, ఈ విశ్వాన్ని కలిగిస్తే ఆయనకు వాటి గురించి తెలిసివుండాలి. వాటిని గూర్చి ఆయన ఎలా తెలియజేస్తారు. ఎవరు వింటారు? *(వచ్చే సంచికలో)*


## క్రైస్తవ వివాహ వేదిక

**(కె.ఎస్.ఆర్. మినిస్ట్రీస్)**

**క్రిస్టియన్ మ్యారేజ్ బ్యూరో**, అనకాపల్లి

**మా వద్ద అన్నికులములకు చెందిన డాక్టర్స్, ఇంజినీర్స్, ఉద్యోగ, వ్యాపార, సేవకుల సంబంధాలు కలవు. ఆసక్తి గలవారు సంప్రదించవలసిందిగా కోరుచున్నాము.**

వివరాలకు :
డోర్ నెం. 14-8-45,
శేఖర్‌రావు పెట్రోల్‌బంక్ ఎదురుగా,
నిదానం దొడ్డి, అనకాపల్లి, విశాఖ
జిల్లా, ఫోన్ : 08924-224886,
సెల్ : 93944 25186



**పాస్టర్ కొలగాని శ్రీనివాసరావు,**
డైరెక్టర్





# క్రైస్తవనాడు

**ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక**



**ప్రత్యేకతలు**

☞ బైబిలునందు మీకు గల సందేహాలకు జ్ఞానులచే సమాధానాలు ☞ ఆసక్తిగల యువతకు పత్రిక డిస్ట్రిబ్యూషన్ ఇచ్చి సహకరిస్తాము. సంప్రదించండి. ☞ మీ ప్రాంతాల సామాజిక వార్తలను పంపితే ప్రచురిస్తాము. ☞ మీ వివాహ ప్రకటనలు ఉచితంగా ప్రకటిస్తాము. ☞ మీ ప్రాంతాలలో గల క్రైస్తవుల సమస్యలు తెలియజేయండి. ☞ మీ సంఘాలలో జరిగే కార్యక్రమాలు మా వీలును బట్టి కవరేజీ ☞ ప్రభువునందు మీరు పొందిన మేలు చెప్పాలని ఉందా, వ్రాసి పంపండి. ☞ సంఘాలలో జరిగే కార్యక్రమ వివరాలు ఉచితంగా ప్రచురించుట ☞ క్రైస్తవ ఆధ్యాత్మిక సందేశాలు ఉచిత ప్రచురణకు పంపండి.

**సంప్రదించండి:**
**9849134647,**
**9393121588**
**0891- 6575527,**
**0891-6532545**

మా కొరకు ప్రార్థించుడి



వెలగాలి వెలగాలి నిండుగా 'క్రైస్తవనాడు'
నిలవాలి నిలవాలి మెండుగా ఎల్లప్పుడు
పాపముతో నశించిన ఆత్మలను రక్షించు సందేశముగా
శాపముతో కృశించిన పీడితులను విడిపించు దండముగా
క్రీస్తు ప్రేమను తెలియజేయు మధుర స్వరముగా
పరలోకమును చేర్పించు నిశ్చయమైన మార్గముగా
వెలగాలి వెలగాలి నిండుగా 'క్రైస్తవనాడు'
నిలవాలి నిలవాలి మెండుగా ఎల్లప్పుడు
దేశ క్షేమమును కోరే సైనికుని ఆయుధముగా
దేవుని ఉగ్రతను చాటిచెప్పే గొప్ప ప్రవక్తగా
అబద్ధ బోధకులకు బుద్ధి చెప్పే బెత్తముగా
నిజాన్ని నిర్భయంగా ప్రచురించే సాధనముగా
వెలగాలి వెలగాలి నిండుగా 'క్రైస్తవనాడు'
నిలవాలి నిలవాలి మెండుగా ఎల్లప్పుడు
విశ్వాసులను మేల్కొలిపే పీఠికగా
అన్యులను ధన్యులుగా మార్చే సువార్త దీపికగా
ప్రజలందరికీ ప్రభుయేసుని చూపే కేరాఫ్ అడ్రస్‌గా
పాప రోగులందరికీ సరిపడే ఆత్మీయ ఔషధముగా
వెలగాలి వెలగాలి నిండుగా క్రైస్తవనాడు'
నిలవాలి నిలవాలి మెండుగా ఎల్లప్పుడు
కలుషితమైన లోకములో క్రీస్తుకు సాక్షిగా
దిక్కుతోచని మానవాళికి దిక్సూచిగా
కనువిప్పు కలిగించు కలువరి నాథుని పత్రికగా
చీకటిని తొలగించు దివ్యజ్యోతిగా
వెలగాలి వెలగాలి నిండుగా క్రైస్తవనాడు'
నిలవాలి నిలవాలి మెండుగా ఎల్లప్పుడు

– రెవ. మాదం భాస్కర్, కడప

**కృతజ్ఞతలు**

నా ముఖ పరిచయం లేకపోయిననూ, క్రైస్తవనాడు' తొలిసంచికను చదివి ఇంత ఆత్మీయంగా స్పందించినందుకు నేను క్రీస్తునందు సహోదరుడైన రెవ.మాదం భాస్కరరావు గారికి కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను. ఈ మహదవకాశం నాకు కల్పించిన ప్రభువైన యేసుక్రీస్తుకు వేలాది వందనాలు.

– ఎడిటర్

ప్రారంభోత్సవ కార్యక్రమాలకు,
మీటింగులకు,
సన్మానసభలకు
కావలసిన బ్యానర్స్, బోర్డుల
కొరకు సంప్రదించండి:

వై.కె.రాజు,
**జె.సి. అమృత ఆర్ట్స్**
ద్వారకానగర్ & నక్కవానిపాలెం
ఫోన్ : 98491 34647
9393121588,
9866113513

**క్రైస్తవనాడు**
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక


*పత్రిక సర్క్యులేషన్ చేసి, దేవుని సేవలో పాలిభాగస్తులవుటకు ఆసక్తి గలవారు, అధిక సంఖ్యలో పత్రికలు కావాల్సిన వారు ఈ క్రింది అడ్రసుకు సంప్రదించగలరు*

17–108, సంజయ్‌గాంధీ కాలనీ, దుర్గాలయం
వెనుక, హనుమంతువాక జంక్షన్,
విశాఖపట్నం – 530 040,
**ఫోన్ : 0891 – 6575527,**
**సెల్ : 98491 – 34647**

## తూ.గో. జిల్లా ద్వారపూడిలో
# లూథరన్ రక్షణాలయం ప్రతిష్టా కార్యక్రమం

28–7–2006న ద్వారపూడిలోని లూథరన్ రక్షణాలయం ప్రతిష్టా కార్యక్రమం దేవుని మహిమార్థమై జరపబడింది. ఎ.ఇ.ఎల్.సి. సంఘాధ్యక్షులు రెవ.డా॥ వి.ఇ. క్రిష్టఫర్, రెవ. ఐ.కమలారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెవ.ఎన్.వి. వరదానంద్ ఆలయ నిర్మాణ విశేషాలను వివరించారు. సంఘకాపరి జీవదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

గండి పాల్‌దేవదాస్ (విశాఖపట్నం) దేవాలయ ఆల్తారు బొమ్మను బహూకరించారు. నిరుపేదలకు చీరలు, వితంతువులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. రెవ. గండి సమూయేలు 1952–57 కాలంలో సంఘకాపరిగా ఇక్కడ పరిచర్య జరిపించారు. దేవాలయ నిర్మాణానికి సి.ఆర్.చోడియ్య లక్ష రూపాయలకు పైగా ఆర్థిక సహాయాన్ని అందించారు.



ద్వారపూడిలోని లూథరన్ రక్షణాలయం (ఇన్‌సెట్లో) పాల్ దేవదాస్

త్వరలో సీరియల్‌గా మీ అభిమాన 'క్రైస్తవనాడు'లో...


**క్రీస్తు పేరుతో ఆస్తులు కూర్చుకుంటున్న క్రైస్తవులు? ఇది అపోహయా...? నిజమా...?**

సేవకులు క్రీస్తును తెలుసుకున్నప్పటి మొదటి స్థితి...
క్రీస్తును ఎరిగిన తరువాత ఇప్పటి పరిస్థితి...

వివరణాత్మక కథనం (భారత రాజ్యాంగానికి లోబడి)

# రాంబిల్లి, పెద్ద కలవలపల్లిలో యేసుక్రీస్తు ప్రార్థనా మందిరం ప్రతిష్ట





యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఆరవ తేదీన రాంబిల్లి మండలంలోని పెద్ద కలవలపల్లిలో యేసుక్రీస్తు ప్రార్థనా మందిరం ప్రారంభించబడింది. ఆయా ప్రాంతాల క్రైస్తవులకు ఆధ్యాత్మికంగా ఎదుగుటకు ఎంతో సౌకర్యవంతంగా నిర్మించి, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ తరపున కె.జాన్‌పీటర్ ప్రారంభించి, బహూకరించారు. మారుమూల ప్రాంతంలో కూడా మంచి సదుపాయాలతో నిర్మించబడిన మందిరం ఆ ప్రాంత విశ్వాసులపై, సంఘ కాపరి ఎన్.దేవప్రకాష్‌పై జాన్‌పీటర్‌కు గల క్రీస్తుయేసుకు కలిగిన మనసును సూచిస్తోంది. ఇక ఆయా ప్రాంతాల్లో మరి ఎక్కువగా క్రీస్తు సువార్త ప్రకటించు బాధ్యత దేవప్రకాష్‌పై పడింది. జాన్‌పీటర్ ద్వారా అనుగ్రహించిన క్రీస్తు కృపను దేవప్రకాష్ సక్రమంగా నిర్వర్తించుటకు ప్రభువు సహాయం దయచేయును గాక!

**బిషప్ జాన్ పీటర్ తన ప్రసంగంలో....**

అపొస్తలుల కార్యంలో దేవుడు పేతురుకు చూపిన దర్శనం వివరిస్తూ... బోధకులు, పెద్దలు అనుకునేవారు ఎంతో ప్రేమతో వుండాలని, ప్రేమే అన్నింటిని జయిస్తుందని చెప్పారు. ప్రపంచంలో అందరూ క్రీస్తుకు అవసరమైనవారేనని, ఎవరూ నిషేధింపదగిన వారు కాదని చెప్పారు. అందువల్ల ఎవరినీ ద్వేషింపక ప్రేమతో క్రీస్తును ప్రకటించి, క్రీస్తును కలిగిన మనస్సుతో మనం జీవిస్తే అదే అనేకుల మార్పునకు కారణమవుతుందని చెప్పారు. అన్యులకు మన జీవన విధానమే క్రీస్తును ప్రకటించేదిగా కనపరచాలని, ఆవిధంగా జీవించుటకు ప్రయత్నించాలని చెప్పారు. ఈ రోజుల్లో నాయకులు అనే వారి దగ్గర కొందరు బాధ్యతలు పంచుకునేవారు ఉంటారని, వారు ఆయా బాధ్యతలతో వెళ్లునపుడు కలిసిమెలిసి వెళ్లి ఆ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని ప్రబోధించారు. చాలా చోట్ల అలా బాధ్యతగా పనులు చేపట్టుటకు వెళ్లునపుడు వారి మధ్య సఖ్యత ఉండదని, అందువల్ల ఆ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించలేకపోవుట చూస్తామని చెప్పారు. తన ఆధ్వర్యంలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్‌లో గల పెద్దలు అలా ఉండరాదని హితవు పలికారు. పనులపై వెళ్లునపుడు ఏకమనస్సు కలిగి, ప్రార్థనా పూర్వకంగా వెళ్లాలని చెప్పారు. అలా చేసిన పనులకు యేసుక్రీస్తు ఆశీర్వాదం తప్పక లభిస్తుందని, అటువంటి వారే అనేకులకు ఆశీర్వాదం పొందిన వారుగా కనిపిస్తారని చెప్పారు. తను కూడా మొదట చిన్నగా ప్రారంభించిన ఈ పరిచర్య ఈనాడు అనేక ప్రాంతాలకు విస్తరించుట ఆ ప్రభువు తనకిచ్చిన బాధ్యతగా గుర్తుచేసుకుంటుంటానని చెప్పారు. ఈ పరిచర్య ఇంకా విస్తరించాలని అనేకులకు అలా పరిచర్య చేయాలనే తలంపు కావాలని ప్రభువు ఎల్లవేళలా అలాంటివారందరికీ తోడై ఉండాలని క్రైస్తవనాడు సంపాదకీయం ప్రార్థిస్తోంది.



**మనవి : ప్రభువు నందు సంఘపెద్దలు, కాపరులు, పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీ పరిచర్య వివరాలు మాకు తెలియజేస్తే మేము వీలును బట్టి మా క్రైస్తవనాడు పత్రికలో కేటాయించి ప్రకటిస్తాం. ఈ అవకాశం మీరు వినియోగించుకుని పత్రికాభివృద్ధి కి మీ వంతు సహకారం అందించాలని కోరుతున్నాం.**

## మీరు సహోదరులుగా ఉంటున్నారా?

**సూటిగా ప్రశ్నించిన జాన్‌పీటర్**

**అనకాపల్లి గెట్ టు గెదర్‌లో స్థానిక కాపరులతో బిషప్ జాన్ పీటర్ డిసెంబరులో జరగబోవు మీటింగుల గురించి మాట్లాడుతూ చదివిన వచనం... "సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు, ఎంత మనోహరం".**

**పై వచనాన్ని వివరిస్తూ ఐక్యత కలిగి నివసించుట తరువాత.... ముందుగా సహోదరుడిగా ఉండుట ఎంత కష్టమో తెలియజేస్తూ వాడిగా, వేడిగా చేసిన ప్రసంగం రాబోయే క్రైస్తవనాడులో... కాపరులు, విశ్వాసులు బలపడుటకు చదవండి!**




**విశాఖ, మధురవాడ, స్వతంత్రనగర్‌లో బిషప్ కె.జాన్‌పీటర్ ప్రారంభించిన జీసస్ క్రైస్ట్ ప్రార్థనామందిరం యొక్క విశేషాలు రాబోయే మీ అభిమాన 'క్రైస్తవనాడు'లో**






Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam-40, Andhrapradesh, Ph : 9849134647, Printed at Vinay Off-set Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam-16